ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD

epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-08-2025,శనివారం

## ఏపీ బస్సులో మహిళల డిష్యూం డిష్యూం..




**విజయవాడ,ఆగస్టు23:**తాజాగా ఈనెల 15వ తేదీనుంచి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో సిఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఒకటైన ఉచిత,ఫ్రీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణించే సౌలభ్యం ఏర్పడింది.ఇంకేం,ఉంది మహిళలు జాతరలా ఉచిత బస్సుల్లో ప్రయాణించడం మొదలు పెట్టారు.విజయవాడ నుండి జగ్గయ్యపేట వెళ్తున్న ఒక బస్సులో ప్రయాణికులకు అసహజమైన సంఘటన చోటుచేసుకుంది. సీటు కోసం ఇద్దరు మహిళలు పరస్పరం వాగ్వాదానికి దిగారు. ఆ వాగ్వాదం క్రమంగా కొట్లాటగా మారింది.డ్రైవర్ తెలివైన నిర్ణయం సీటు కోసం మొదలైన గొడవ ఆగకపోవడంతో డ్రైవర్ మధ్యలో జోక్యం చేసుకున్నాడు. ప్రయాణికులు ఎంతగా అడ్డుకున్నా మహిళలు ఆగకపోవడంతో, పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన డ్రైవర్ బస్సును నేరుగా సమీప పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లాడు.పోలీసుల కేసు నమోదు పోలీసులు మహిళలను స్టేషన్‌లోకి తీసుకువెళ్లి విచారించారు. పబ్లిక్ ప్లేస్‌లో ఇలాంటి గొడవలు చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించారని పోలీసులు మహిళలపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు భారతీయ న్యాయ శాస్త్రం కింద కేసులు నమోదు చేశారు. సంబంధిత సెక్షన్లు ,సెక్షన్ 3,సెక్షన్ 126(2),సెక్షన్ 115(2),సెక్షన్ 351(2) ప్రయాణికుల భద్రతకు భంగం కలిగించడం వంటి కారణాలకుగాను ఈ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణం ఏమిటో కానీ,రోజు ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు మాత్రం నిత్యం నరకం తప్పడం లేదు. ఆఫీసులకు వెళ్లాలంటే వారికి యాతనగా మారింది. ఇక బస్సు నడిపే డ్రైవర్, కండెక్టర్ల బాధలు వర్ణనాతీతంగా మారింది.ఇంకా ఇలాంటివి ఎన్ని చూడాల్సి వస్తుందో.

## క్రికెట్ కిట్ కోసం హత్య



**హైదరాబాద్,ఆగస్టు23:** ఇటీవల కూకట్పల్లిలో జరిగిన 12 సంవత్సరాల బాలికహత్య కేసును పోలీసులు చేధించారు.నిందితుడు ఆంధ్రాలోని ఒంగోలుకు చెందిన వ్యక్తి.రెండేళ్ల క్రితమే నిందితుడి కుటుంబ హైదరాబాదు వచ్చింది.ఇదే బస్తీలో నిందితుడి కుటుంబం కిరాణా షాప్ నడుపుతోంది. అయితే ఇటీవల బాలిక పుట్టిన రోజు జరిగింది.ఈ వేడుకకు నిందితుడు వచ్చి కేక్ కూడా తినిపించాడు.నిందితుడిగా ఉన్న బాలుడు సోషల్‌మీడియా యాక్టివ్గా ఉంటాడు.ఎక్కువగా ఒటిటిలో క్రైమ్ సిరీస్ చూసే అలవాటు ఉన్నట్లు తెలుస్తోంది. నిందితుడి తండ్రికి మద్యం సేవించే అలవాటు ఉంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబంలో ఉన్న ఆ బాలుడు క్రికెట్ కిట్ కోనుక్కోవాలని డబ్బులను దొంగిలించినట్లు విచారణలో తేలింది.కూకట్ పల్లి మిస్టరీ క్రికెట్ కిట్ కోసం హత్య.కూకట్ పల్లి మిస్టరీ క్రికెట్ కిట్ కోసం హత్య.చోరీకి ముందే మాస్టర్ ప్లాన్ దొంగతనానికి ముందే నిందితుడు తన ప్రణాళికను రాసుకున్నాడు. ప్లాన్ ప్రకారమే డబ్బులు దొంగతనం చేయగా.ఆ బాలిక చూడటంతో తన గురించి బయట చెబుతుందని భావించిన బాలుడు ఆ బాలికను హతమార్చాడు. హత్యకు గురైన బాలిక తల్లిదండ్రులకు ఒక కుమారుడు ఓ కూతురు ఉన్నారు.తండ్రి బైక్ మెకానిక్ గా పనిచేస్తుండగా, భార్య ల్యాబ్ టెక్నీషియన్గా పనిచేస్తోంది.కొన్నేళ్ల నుంచి వీరు కూకట్పల్లిలోనే ఉంటున్నారు. ఇటీవల ఇంట్లో తల్లిదండ్రులు లేనిసమయంలో బాలుడు ఇంట్లోకి దొంగతనం కోసం చొరబడ్డాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన తండ్రి కూతురు రక్తపు మడుగులో పడి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు.పదోతరగతి బాలుడే హంతకుడు కాగా బాలికను హత్య చేసింది పదోతరగతి బాలుడిగా పోలీసులు గుర్తించారు. బాలుడు దొంగతనం చేయడానికి వెళ్లగా ఆ బాలిక చూడడం వల్ల చంపేసినట్లు కూడా తెలుస్తోంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలుడు ఇంట్లోకి ప్రవేశించి, రూ.80వేలను దొంగలించాడు. బాలిక చూడడంతో అప్రమత్తమైన బాలుడు బాలికను కత్తితో పొడిచి చంపాడు.దొంగతనం చేస్తున్నప్పుడు ఎవరైనా >>2

## ఇకపై ప్రతి యేటా డీఎస్సీ టీచర్ పోస్టుల భర్తీ




**విజయవాడ,ఆగస్టు23:** రాష్ట్రంలో ఇకపై టీచర్ పోస్టుల భర్తీకి ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ విద్య,ఐటీశాఖల మంత్రి నారాలోకేష్ స్పష్టం చేశారు.ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశామని ఉద్ఘాటించారు.ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు,ఉపాధ్యాయులదేనని దిశానిర్దేశం చేశారు.దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని నొక్కిచెప్పారు.అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.విద్యాశా ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేశామని ఉద్ఘాటించారు. ఫలితాలు రాబట్టేబాధ్యత అధికా రులు,ఉపాధ్యాయులదేనని దిశానిర్దేశం>>2



## ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు మంత్రి మనోహర్

**విజయవాడ,ఆగస్టు23:** ప్రజలకు సంక్షేమంతో పాటు పారదర్శకంగా కొత్త సాంకేతికతతో ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాలశాఖమంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తెలియజేస్తుంటారని,ఆవిధంగా పనిచేస్తున్నామన్నారు.ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీచేపట్టామన్నారు.నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పపిణీ రేషన్ కార్డుల దుకాణాల వద్దనే గ్రామ,వార్డు సచివాలయాల సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు.6,71,000 కొత్త రేషన్ కార్డులు జారీచేస్తున్నామని,16,67,032 రేషన్‌కార్డుల అప్లికేషన్స్ కి అప్రూవల్ ఇచ్చామని, కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, ఆన్ లైన్ లో దరఖాస్తుల ప్రక్రియ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు.రేషన్‌పంపిణీ 93 శాతానికి పెరిగిందన్నారు.రేషన్ డెలివరీలో సర్వీసు పెరిగిందన్నారు. స్మార్ట్ కార్డుల పంపిణీకి సంబంధించి సంబంధిత సిబ్బందికి శిక్షణఅందించామన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు సాంకేతికతను ఉపయోగించి చర్యలు >>2

## సీఎంలపై క్రిమినల్ కేసులు..ఇందులో రేవంత్ రెడ్డి టాప్



**హైదరాబాద్,ఆగస్టు23:** దేశ రాజకీయాల్లో ఓ సంచలన కరమైన విషయం వెలుగులోకి వచ్చింది.అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫార్మ్ తన తాజాని వేదికలో వెల్లడించిన ప్రకారం,దేశవ్యాప్తంగా ఉన్న 30 మంది ముఖ్యమంత్రుల్లో 12 మంది తమపై క్రిమినల్ కేసులుఉన్నట్టు స్వయంగా అఫిడవిట్లలో పేర్కొన్నారు.కేసులసంఖ్యలో అగ్రస్థానంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అగ్రస్థానంలో నిలిచారు. ఆయనపై నమోదైన కేసుల సంఖ్య 89.ఇది మిగతా రాష్ట్ర >>2

## అర్జెంటీనా జట్టు కేరళలో ఫ్రెండ్లీ మ్యాచ్

**తిరువనంతపురం,ఆగస్టు23:**ప్రపంచ ఛాంపియన్ అర్జెంటీనా ఫుట్‌బాల్ జట్టు నవంబర్1018, 2025 మధ్య కేరళలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనుంది.అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించింది. లియోనెల్ మెస్సీ ఈ మ్యాచ్‌లో పాల్గొంటాడా అనేది ఇంకా స్పష్టం కాలేదు. 2022 ఫిఫా ప్రపంచకప్‌లో కేరళ నుంచి అర్జెంటీనాకు లభించిన భారీ మద్దతుకు కృతజ్ఞతగా ఈ పర్యటన జరుగుతోంది.అధికారిక ప్రకటన: కేరళలో మ్యాచ్ ఖాయం అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ శనివారం (ఆగస్టు 23,2025) విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం,లియోనెల్ స్కాలోని నేతృత్వంలోని అర్జెంటీనా జట్టు 2025లో రెండు ఫిఫా ఫ్రెండ్లీ విండోలలో ఆడనుంది.అక్టోబర్ 614 మధ్య అమెరికాలో రెండు మ్యాచ్‌లు, నవంబర్ 1018 మధ్య అంగోలాలోని లువాండా,భారత్‌లోని కేరళలో ఒక్కో మ్యాచ్ ఆడనుంది.కేళలోనితిరువనంతపురంలో గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం ఈ మ్యాచ్‌కు వేదికగా ఉండే అవకాశం ఉంది. అయితే, ప్రత్యర్థి జట్టు ఎవరనేది ఇంకా ఖరారు కాలేదు.కేరళ అభిమానుల మద్దతుకు కృతజ్ఞత 2022 ఫిఫా ప్రపంచకప్‌లో అర్జెంటీనా జట్టు ఖతార్‌లో టైటిల్ గెలిచినప్పుడు కేరళ నుంచి భారీ మద్దతు లభించింది.ఈ అభిమానానికి కృతజ్ఞతగా తినీతి సోషల్ మీడియాలోపోస్ట్‌చేస్తూ,బంగ్లాదేశ్,కేరళ,ఇండియా,పాకిస్థాన్‌లకుధన్యవాదాలు. మీ మద్దతు అద్భుతం" అని పేర్కొంది.ఈ నేపథ్యంలో అర్జెంటీనా జట్టు కేరళలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైంది.గతంలో గందరగోళం,ఇప్పుడు స్పష్టత ఈ పర్యటనకు సంబంధించి గతంలో కొంత గందరగోళం నెలకొంది.అధికారి లియాండ్రో పీటర్సన్ ఒప్పంద ఉల్లంఘన ఆరోపణలు చేయగా,కేరళ క్రీడాశాఖ మంత్రి వి.అబ్దురహిమాన్ వాటిని తోసిపుచ్చారు.రిపోర్టర్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ఆర్థిక సహాయంతో ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాజా తినీతి ప్రకటనతో అన్ని



అనుమానాలకు తెరపడింది.మెస్సీ రాకపై అనిశ్చితి లియోనెల్ మెస్సీ ఈ ఫ్రెండ్లీ మ్యాచ్‌కు హాజరవుతాడా అనేది ఇంకా ఖరారు కాలేదు. అయితే,మెస్సీ డిసెంబర్ 2025లో వ్యక్తిగత పర్యటన కోసం భారత్‌కు వచ్చే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.ఈ పర్యటనలో ఆయన కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబై, ఢిల్లీలను సందర్శించవచ్చు.ఈ టూర్‌లో టూర్ ఆఫ్ ఇండియా 2025లో భాగంగా మెస్సీ విగ్రహ ఆవిష్కరణ,కాన్సర్ట్,కప్ వంటి కార్యక్రమాలు ఉండవచ్చు.అర్జెంటీనా జట్టు కేరళలో ఫ్రెండ్లీమ్యాచ్-అర్జెంటీనా జట్టు కేరళలో ఫ్రెండ్లీ మ్యాచ్ మెస్సీ గత భారత పర్యటన మెస్సీ గతంలో 2011లో భారత్‌లో పర్యటించాడు. కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో వెనిజులాతో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో అర్జెంటీనా 10తో విజయం సాధించింది.ఆ మ్యాచ్‌లో నికోలస్ ఒటమెండి గోల్ కొట్టాడు. అప్పటి నుంచి మెస్సీ భారత్‌కు రాలేదు.కేరళలో ఈ మ్యాచ్ అభిమానులకు మరపురాని అనుభవం కానుంది.కేరళలో ఫుట్‌బాల్ ఉత్సాహం కేరళలో >>2

## శ్రీవారి బ్రహ్మోత్సవాలపై టీటీడీ సమీక్ష

**తిరుమల,ఆగస్టు23:** ప్రతిఏడాదిలా,ఈసారికూడా తిరుమల బ్రహ్మోత్సవాలకు లక్షలసంఖ్యలో భక్తులు రావొచ్చని అంచనా.ఈ నేపథ్యంలో తిరుమలలోని వసతి గదులు,మరుగుదొడ్లు,విద్యుత్ వ్యవస్థలు తథాస్తుగా పనిచేయాలని టీటీడీ కార్యనిర్వాహణాధికారి జె.శ్యామలరావు ఆదేశాలు జారీ చేశారు.తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈవో.బ్రహ్మోత్సవాల్లో భక్తుల వసతి,ఆహారం,సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ప్రతి గదిలో విద్యుత్,నీటి,మరమ్మతుల పనులనుపూర్తి చేయాలని స్పష్టం చేశారు.తిరుమలలోని విశ్రాంతి గృహాలు,కాటేజీల మరమ్మతుల నురిసెప్షన్ విభాగంతో సమన్వయం చేసుకుంటూ పూర్తిచేయాలని ఆదేశించారు.ఆలస్యం వల్ల భక్తులు ఇబ్బంది పడే పరిస్థితి లేకూడదని హెచ్చరించారు.వసతులకు సెంట్రలైజ్డ్ బుకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి యాత్రికుల సౌలభ్యం కోసం సెంట్రలైజ్డ్ బుకింగ్ సిస్టమ్‌ను త్వరగా అందుబాటులోకి తేవాలని



తెలిపారు. దీని వల్ల భక్తులకు గదుల బుకింగ్ మరింత సులభంగా జరుగుతుంది.ప్రస్తుతం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలోభక్తుల గడిపే సమయం ఎక్కువగా ఉండటంతో,వేరేప్రాంతంలో మరోఅన్నప్రసాద భవనం ఏర్పాటు చేయాలన్న యోచనను పరిశీలించాలని సూచించారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు,హోటళ్లలో భక్తులకు నాణ్యమైనఆహారం అందాలని ఈవోస్పష్టం చేశారు.>>2




## అమెరికాలో భారీగా తగ్గిన వలసదారులు

**వాషింగ్టన్,ఆగస్టు23:**గత యాభై ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా,అమెరికాలో వలసదారుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.ఈ మార్పుకు ప్రధాన కారణంగా,ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన కఠిన వలస విధానాలు పేర్కొంటున్నారు నిపుణులు. తాజాస మాచారం ప్రకారం,వలసదారుల జనం అమోఘంగా తగ్గిన దాఖలాలు బయటపడ్డాయి.2025 మొదటి ఆరు నెలల్లోనే దేశంలో వలసదారుల సంఖ్య ఏకంగా 14లక్షల మేరతగ్గింది.ట్రంప్‌రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే సమయానికి వలసదారుల సంఖ్య5.33కోట్లుగా ఉండగా,ఇప్పుడు అది5.19కోట్లకు పడిపోయిందని న్యూయార్క్ పోస్ట్ నివేదిక వెల్లడించింది.ఇది అమెరికా వలస చరిత్రలో అనూహ్యమైన పరిణామంగా నిలిచింది. స్వచ్ఛందంగా వెళ్లిపోయినవారు,బలవంతంగా పంపించినవారు.డిపార్ట్‌మెంట్ ఆఫ్‌హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సమాచారం ప్రకారం,దాదాపు 16 లక్షల మంది వలసదారులు స్వచ్ఛందంగా అమెరికాను విడిచివేశారు.మరోవైపు,ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కేవలం 200 రోజుల్లో 3.3 లక్షల మందిని బలవంతంగా దేశం నుంచి పంపించారు.న్యూయార్క్, లాస్ ఏంజిల్స్, చికాగో వంటి ప్రధాన నగరాల్లో 3.59 లక్షల మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడులు దేశవ్యాప్తంగా వలసదారుల్లో భయాన్ని కలిగించాయి. వలస జీవితం ఇకపై సాఫీగా సాగదు అన్నభయంతోకొంతమంది ముందుగానే వెనుదిరిగారు.అక్రమ చొరబాట్లకుచెక్ వేసిన ట్రంప్ పాలన ట్రంప్ ప్రభుత్వం సరిహద్దు భద్రతను కఠినంగా అమలు చేసింది. నెలకు 5,000కన్నా తక్కువ చొరబాట్లే మోదయ్యాయి. వీసా గడువు ముగిసినతరువాత దేశంలో ఉండే వారిపై,నిబంధనలు ఉల్లంఘించే విదేశీయుల పై, అధికార యంత్రాంగం కఠినంగా >>2

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక

**హైదరాబాద్, ఆగస్టు23:**కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను రద్దు చేయాలని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు స్టే ఇవ్వకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నివేదికను అసెంబ్లీలో చర్చించి, తదుపరి విచారణను సిట్ లేదా సీఐడీకి అప్పగించాలని యోచిస్తోంది.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక: బీఆర్‌ఎస్ వైఖరిలో మార్పు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై విచారణకు 2024 మార్చి 1న కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 15 నెలల విచారణ అనంతరం, జూలై 31, 2025న 650 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావులను అవకతవకలకు బాధ్యులుగా పేర్కొన్నట్లు సమాచారం. గతంలో విచారణకు సహకరిస్తామని, తమ హయాంలో అవినీతి జరగలేదని బీఆర్‌ఎస్ నేతలు పేర్కొన్నారు.అయితే,నివేదిక సమర్పణ తర్వాత వారి వైఖరి మారి, దాన్ని రద్దు చేయాలని హైకోర్టును ఆశ్రయించారు.తెలంగాణ హైకోర్టులో బీఆర్‌ఎస్ పిటిషన్ ఆగస్టు 19, 2025న కేసీఆర్, హరీశ్ రావు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు, కమిషన్ నివేదికను రద్దు చేయాలని,అది రాజకీయంగా పక్షపాతంతో కూడినదని వాదించారు. కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన జీవో (బీవీ 6, మార్చి 14, 2024) ని కూడా రద్దు చేయాలని కోరారు.

వారు కమిషన్ ఎదుట సాక్షులుగా హాజరైనప్పటికీ, కమిషన్స్ ఆఫ్ ఇంక్వైరీ యాక్ట్ 1952లోని సెక్షన్ 8బీ, 8సి ప్రకారం తమకు సమన్లు జారీ చేయలేదని, సహజ న్యాయ సూత్రాలు ఉల్లంఘించబడ్డాయని ఆరోపించారు. హైకోర్టు డివిజన్ బెంచ్ (చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్) ఆగస్టు 2122న విచారణ జరిపి, నివేదికపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది. అయితే, నివేదికను అసెంబ్లీ చర్చకు ముందు పబ్లిక్ డొమైన్‌లో ఉంచడం తప్పని, దాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టుకు బీఆర్‌ఎస్ అప్పీల్ తెలంగాణ హైకోర్టు స్టే నిరాకరించడంతో బీఆర్‌ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతోంది. కేసీఆర్ సీనియర్ న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. కమిషన్ నివేదిక రాజకీయ దురుద్దేశంతో తయారైందని, సెక్షన్ 8బీ కింద తమకు సరైన అవకాశం ఇవ్వలేదని వారు వాదించనున్నారు. సుప్రీంకోర్టు తీర్పులు (ఎల్.కె. అద్వానీ వర్సెస్ స్టేట్ ఆఫ్




బిహార్, 2003)ను ఆధారంగా చేసుకుని, నివేదికను రద్దు చేయాలని కోరనున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి కాంగ్రెస్ ప్రభుత్వం నివేదికను అసెంబ్లీ మాన్సూన్ సమావేశాల్లో ప్రవేశపెట్టి, సమగ్ర చర్చ జరపాలని యోచిస్తోంది. ఆగస్టు 4, 2025న జరిగిన కేబినెట్ సమావేశంలో 60 పేజీల సారాంశాన్ని ఇరిగేషన్ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్పించారు.చర్చ అనంతరం, తదుపరి విచారణను సిట్ లేదా సీఐడీకి అప్పగించే అవకాశం ఉంది. ఒకవేళ విచారణ ఆదేశిస్తే, కేసీఆర్, హరీశ్ రావు విచారణ అధికారుల ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక రద్దుకై బీఆర్‌ఎస్ సుప్రీంకోర్టుకు-జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక రద్దుకై బీఆర్‌ఎస్ సుప్రీంకోర్టుకు నివేదికలో కీలక అంశాలు జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రణాళిక, డిజైన్, నిర్మాణం, నిర్వహణలో అవకతవకలను గుర్తించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్లా >>2

# సీఎంలపై క్రిమినల్ కేసులు..

>> ఎం.కె. స్టాలిన్పై 47 కేసులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై 19 కేసులు ఉన్నాయని నివేదిక పేర్కొంది.కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై 13,ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్పై 5 కేసులు ఉన్నట్లు తెలిపారు.ఇక మహారాష్ట్ర మాజీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మరియు హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్లపై చెరో 4 కేసులు నమోదయ్యాయి. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్పై 2, పంజాబ్ సీఎం భగవంత్ మాన్పై ఒక కేసు మాత్రమే ఉన్నట్లు నివేదికలో వివరించారు.తీవ్రమైన ఆరోపణలు కూడా ఉన్న ముఖ్యమంత్రులు కేవలం కేసుల సంఖ్య మాత్రమే కాదు, వాటి తీవ్రత కూడా ఆందోళన కలిగించే అంశం.ఈ జాబితాలోని కనీసం 10 మంది ముఖ్యమంత్రులపై హత్యాయత్నం, కిడ్నాపింగ్,అవినీతి వంటి సీరియస్ ఆరోపణలు ఉన్నాయని ఏడీఆర్ స్పష్టం చేసింది.రాజకీయ ప్రాధాన్యం పెంచిన నివేదికఈ నివేదిక రాజకీయంగా మరింత ప్రాధాన్యం పొందింది. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం తాజాగా పరిశీలిస్తున్న ఒక బిల్లులో–ఐదేళ్ల కంటే ఎక్కువ శిక్షపడే కేసులో అరెస్టై 30 రోజులు జైలులో ఉన్న ప్రధానమంత్రి,ముఖ్యమంత్రులు,మంత్రులు పదవి నుంచి తప్పుకోవాలి అన్న నిబంధనను ప్రతిపాదిస్తోంది. ఈ నేపథ్యంలో 12 మంది ముఖ్యమంత్రులపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలు చర్చనీయాంశమవుతున్నాయి.అఫిడవిట్ల ఆధారంగా తయారైన నివేదిక ఏడీఆర్ నివేదికలోని వివరాలు యాదృచ్ఛికంగా కాకుండా,ఆయా ముఖ్యమంత్రులు ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్లలో పొందుపరిచిన సమాచారం ఆధారంగానే సేకరించబడినట్లు సంస్థ స్పష్టం చేసింది.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక

>> బ్యారేజీలలో నిర్మాణ లోపాలు, అక్టోబర్ 2023లో మేడిగడ్డలో పియర్ కుంగిపోవడం వంటి సమస్యలను హైలైట్ చేసింది. ప్రాజెక్టు ఖర్చు ..81,000 కోట్ల నుంచి ..1.5 లక్షల కోట్లకు పెరిగినట్లు నివేదిక పేర్కొంది. కేసీఆర్, హరీశ్ రావు, మాజీ ఫైనాన్స్ మంత్రి ఈటల రాజేందర్‌లను బాధ్యులుగా నిర్దేశించినట్లు సమాచారం.రాజకీయ పరిణామాలు బీఆర్ఎస్ నివేదికను రాజకీయ దురుద్దేశంతో తయారు చేసినట్లు ఆరోపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నివేదికను బీఆర్ఎస్‌ను రాజకీయంగా దెబ్బతీయడానికి ఉపయోగిస్తోందని విమర్శిస్తోంది. అసెంబ్లీ చర్చ, తదుపరి విచారణలు బీఆర్ఎస్ నేతలకు చట్టపరమైన, రాజకీయ సవాళ్లను తెచ్చిపెట్టే అవకాశం ఉంది. సుప్రీంకోర్టు తీర్పు ఈ వివాదంలో కీలక పాత్ర పోషించనుంది.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలపై టీటీడీ సమీక్ష

>> రాష్ట్ర ఆహార భద్రతా అధికారులతో కలిసి నిఘా పెట్టాలన్నారు. అదనంగా,ప్రతి కేంద్రంలో ధరల పట్టికను పరిశీలించాలని పంచాయతీ,రెవెన్యూ అధికారులను ఆదేశించారు.హోటళ్లలో సాంప్రదాయ భోజనం అందేలా చర్యలు తిరుమల హోటళ్లలో శుద్ధమైన, సాంప్రదాయ భోజనం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది భక్తుల ఆరోగ్యానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు.భక్తులకు లడ్డూ ప్రసాదం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని హెచ్చరించారు.అందుకే ప్రతి కౌంటరు పని చేయాలని సూచించారు. ఇది భక్తుల అనుభవాన్ని మరింత మధురంగా మార్చుతుంది.భక్తుల అభిప్రాయాలు కీలకం–ఫీడ్‌బ్యాక్ సర్వేలు నిర్వహించాలి ప్రతినెలా నిర్వహించే ఫీడ్‌బ్యాక్ సర్వేలు ద్వారా భక్తుల అభిప్రాయాలు,సూచనలను తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఈవో స్పష్టం చేశారు.భక్తుల సంతృప్తే టీటీడీ లక్ష్యమని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి,సీఈ సత్యనారాయణ,ఇతర శాఖల అధికారులుపాల్గొన్నారు.ప్రతిశాఖ సమన్వయంతో భక్తులకు ఉత్తమ సేవలందించాలన్నదేటీటీడీఉద్దేశ్యం.

# అమెరికాలో భారీగా తగ్గిన వలసదారులు

>> వ్యవహరించింది.విదేశీ విద్యార్థులు,వీసా దారులపై కొత్త నియమాలు విధించారు.ఓవర్ స్టే చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు.ఆశ్రయం కోరేవారికి కూడా ప్రక్రియ కఠినమైంది.ఉల్లంఘనలు చేసే వారిని వెంటనే దేశం నుంచి తరిమివేస్తున్నారు.వలసదారుల వాటా ఇప్పటికీ 15.4 శాతం ఇన్ని మార్పులు జరిగినా, ప్రస్తుతం అమెరికా జనాభాలో వలసదారుల వాటా 15.4 శాతంగా ఉంది.కానీ ఈ గణాంకాలు మరింత తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.ప్రతినిధులు ఏటా 10 లక్షల మందిని దేశ బహిష్కరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రభుత్వం లక్ష్యం బలమైనదే అయినా,రోజుకు 3,000 మందిని అదుపులోకి తీసుకోవడం సవాలుగా మారింది. సాంకేతిక వనరుల లోపం,చట్టపరమైన పరిమితులు,మానవ హక్కుల అంశాలు ఈ లక్ష్యాన్ని కష్టతరంగా మారుస్తున్నాయి.ట్రంప్ స్పందన–ఇది విజయం! ఈ అభివృద్ధిని అధ్యక్షుడు ట్రంప్ స్వాగతించారు.50 ఏళ్లలో మొదటిసారిగా నెగటివ్ నెట్ మైగ్రేషన్ నమోదు కావడం గర్వకారణం" అని ఆయన పేర్కొన్నారు.వలసల మార్పుతో దేశ భద్రత పెరిగిందని ట్రంప్ భావిస్తున్నారు.

# అర్జెంటీనా జట్టు కేరళలో ఫ్రెండ్లీ మ్యాచ్

>> ఫుట్‌బాల్‌కు ఉన్న ఆదరణ అందరికీ తెలిసిందే.2022 ప్రపంచకప్ సమయంలో కేరళలో అర్జెంటీనా జెండాలు,మెస్సీ చిత్రాలతో రోడ్లు,ఇళ్లు అలంకరించబడ్డాయి.కేరళ ప్రభుత్వం,రిపోర్టర్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ సహకారంతో ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తోంది. ఈ మ్యాచ్ కేరళ ఫుట్‌బాల్ సంస్కృతిని మరింత పెంచే అవకాశం ఉంది.

# ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు

>> తీసుకుంటున్నామన్నారు.ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు:మంత్రి మనోహర్ ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు:మంత్రి మనోహర్ఆగస్టు 25 నుంచి ఉచిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం భారీ స్థాయిలో సాంకేతికతను ఉపయోగించి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం దేశంలో బహుశా ఇదే మొదటిసారి అని అన్నారు. స్మార్ట్ సభ్యుల వివరాలు, సేఫ్టీ కోసం క్యూఆర్ కోడ్, కస్టమర్ టోల్ ఫ్రీ నంబర్ కూడా ఉంటుందన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఎవరైనా ఎప్పుడైనా ఫోన్ చేయొచ్చన్నారు. 2 నెలలుగా స్మార్ట్ రేషన్ కార్డుల కసరత్తు చేశామన్నారు. చివరి మైలులో ఉన్న వ్యక్తికి కూడా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. స్మార్ట్ కార్డులు రాష్ట్రం నుంచి జిల్లాకు అక్కడ నుంచి మండలాలకు, మండలాల నుంచి ఆయా రేషన్ షాపులకు బాక్స్ ల్లో భద్రంగా క్యూఆర్ కోడ్ తో చేరుస్తామన్నారు. దీనివల్ల ట్రేస్ ఉంటుందన్నారు. రేషన్ ను ఇప్పటికే ప్రతి నెలా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన దాదాపు 16,73,000 డెలివరీ చేస్తున్నామన్నారు. ఆగస్టు 25 నుంచి 9 జిల్లాల నుంచి ఉచిత స్మార్ట్ కార్డుల పంపిణీని ఆయా జిల్లాల్లో మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో ప్రారంభిస్తారన్నారు.

# క్రికెట్ కిట్ కోసం హత్య

>> చూస్తే ఏం చేయాలని ఊడా ఆ బాలుడు ముందే ప్లాన్ చేసుకున్నట్లు తెలుస్తోంది.ఇంటర్ నెట్ నుంచి ఆ వివరాలు సేకరించినట్లుగా పోలీసుల దర్యాప్తులో తేలింది.తల్లిదండ్రుల నిఘా తప్పనిసరి పిల్లలు సెల్ఫోన్లలో ఏం చూస్తున్నారు,వారేం చేస్తున్నారని పెద్దలు తల్లిదండ్రులు నిత్యం నిఘా ఉంచాలని పోలీసులు సూచిస్తున్నారు.అంతేకాదు పిల్లలను నిత్యం గమనిస్తుండాలని,వారి మానసిక స్థితిపై ఎప్పటికప్పుడు అంచనా వేస్తుండాలని అంటున్నారు. లేకపోతే లేతవయసులోనే వారు చేయరాని పనులు చేస్తూ, జీవితాన్ని పాడుచేసుకుంటారని పోలీసులు సూచిస్తున్నారు.

# ఇకపై ప్రతి యేటా డీఎస్సీ టీచర్ పోస్టుల భర్తీ

>> చేశారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాల ల్లో కీలక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని నొక్కిచెప్పారు. అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.ఏపీ విద్యాశాఖ సంస్కరణలపై మంత్రి లోకేష్ సమీక్ష, ఎఫ్ఎల్ఎన్ ప్రాధాన్యం విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ శుక్రవారం ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలుకీలక సూచనలు చేశారు. ఏపీ చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించామని వ్యాఖ్యానించారు అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. సంస్కరణల అంతిమలక్ష్య అభ్యసన ఫలితాలేనని తెలిపారు. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమల్లో జాతీయస్థాయిలో ఏపీ 14వ స్థానంలో ఉందని ఉద్ఘాటించారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. దేశంలోనే తొలిసారిగా ప్రతిబిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనం చివరి దశ నిధులను విడుదల చేశామని ప్రకటించారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేశామని గుర్తుచేశారు.చివరి విడతగా పెండింగ్ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ.325కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 2024 2025 ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీలో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలకు దాతల సహకారంతో భూసేకరణకు చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ మార్గనిర్దేశం చేశారు.ఇకపై ప్రతి యేటా డీఎస్సీ టీచర్ పోస్టుల భర్తీ మంత్రి లోకేష్ ఇకపై ప్రతి యేటా డీఎస్సీ టీచర్ పోస్టుల భర్తీ–మంత్రి లోకేష్ రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి దాతల సహకారం అవసరం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి దేశ, విదేశాల్లో స్థిరపడిన ప్రముఖులు, దాతల సహకారం తీసుకోవాలి. ఆసక్తిగల తమ గ్రామాల్లోని స్కూళ్లను దత్తత తీసుకునేలా ఆయా స్కూళ్లకు అవసరమైన మౌలికసదు పాయాలతో ప్రత్యేకమైన వెబ్ సైట్ రూపొందిం చాలి. జాతీయస్థాయిలో పేరెన్నికగన్న కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలి. రాష్ట్రంలోని అనంతపురం, నెల్లూరు, ఏలూరు, కడప చిత్తూరులలో ఆధునీకరించిన సైన్స్ సెంటర్లను త్వరగా ప్రారంభించి, విద్యార్థులకు ఉపయోగకరంగా తీర్చిదిద్దండి. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 125 ఆటిజం సెంటర్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, ఏడాదిలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి. దేశంలోనే అత్యుత్తమ మోడల్ తో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణాన్ని చేపట్టాలి. 2లక్షల చదరపు అడుగుల్లో డిజైన్ చేస్తున్న ఈ లైబ్రరీ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోండి.విశాఖలో రీజనల్ లైబ్రరీ నిర్మాణానికి వేగం విశాఖపట్నం జగదాంబ సెంట్రల్లో .

# ఉన్నతాధికారుల బదిలీలపై అర్చకుల భయాందోళ



హైదరాబాద్,ఆగస్టు23: హైదరాబాద్:దేవాలయాల్లో పనిచేసే అర్చకులు, పూజారులు బయట ఇతర కార్య క్రమాల్లో పాల్గోనకూడాదనే దేవాదాయ శాఖ ఉత్తర్వులను వ్యతిరిక్తి ఆందోళనలు చేసేం దుకు సిద్ధం అవుతున్నారు. ఎవరో ఒకరు ఇద్దరు చేస్తున్న పనిని దృష్టిలో ఉంచకుని ఈ విధంగా పూజారులు, అర్చకులను కించపరిచే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం సరికాదంటున్నారు.తాము ఆహర్నిషలు కృషించి దేవాలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నామని,ఇటువంటి సమయంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి తమను అవమానిస్తోందని మండి పడుతున్నారు.తమ పూజాపునస్కారాలతో ఉదయంలేచి ఆభగవంతుని సేవలో తరిస్తూ అందరూ క్షేమంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.అర్చకుల పై బలవం తపు ఉత్తర్వులకు వ్యతిరేకంగా పూజారుల ఆవేదనఎటువంటి సెలవులు, వారాంత రపు సెలవులు లేకుండా పని చేస్తున్నతమ పై ఇటువంటి బలవం తపు ఉత్తర్వులు సరికాదం టున్నారు.పుణ్యదినాలు,పండగ రోజుల్లో తాము ఎటువంటి విరామం విసుగు లేకుండా పని చేస్తున్నామని,పండగ రోజుల్లో ఉదయం3.30 గంటలకు లేచి దేవాలయాన్ని శుభ్రం చేసుకొని పూజా కార్యకమాలు అనంతరం మరోసారి దేవాలయాన్ని పరిశుభ్రంచేసుకుని కంట మీద కునుకు లేకుండా శ్రమిస్తున్న తమ శ్రమను గుర్తించకుండా ఇటువంటి అర్ధంపర్ధం లేని ఉత్తర్వులతో తమను ఇబ్బంది పెట్టడమే అని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.సమస్త లోకోసుఖినో భవంతు:అనిభావించితాము భక్తులను దీవిస్తామని,దీని వెనుక ఎటువంటి ఉద్దేశ్యాలు ఉండవని లేనిపోనివి అభాండాలు,మాకు ఆపాదించి భగవంతునికి భక్తునికి అను సంధా నంగా ఉండేమమ్మల్ని అవమానించడం కాకమరేమిటని వారు ప్రశ్నిస్తున్నారు.దేవాలయ అర్చకులపై చర్యలకు వ్యతిరేకంగా పూజారుల ఆందోళన హెచ్చరిక దేవాలయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పనులు చేపడుతుండటంతో ఆయా ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తుండటంతో ఆలయాలకు కూడా పెద్ద మొత్తంలో కానుకలు,ఇతర రూపాల్లో ఆదాయం కూడా భారీగా పెరుగుతోందంటున్నారు.ఎఒక్క వైపు ఆలయాల అభివృద్ధికి చేపడుతూ మరో వైపు ఆదేవుళ్ళన్న నమ్ముకుని వారినే ఆరాధిస్తున్న జీవితాలను గడుపుతన్న మమ్మల్ని ఈ నూతన ఉత్తర్వులు ఎంతో కృంగదీయడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని కూడా దెబ్బతీస్తున్నాయనివారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారుల బదిలీల పై అర్చకులభయాందోళ–ఉన్నతాధికారుల బదిలీలపై అర్చకుల భయాందోళ జోగులాం గద్వాల్ దేవాలయంలో నూతన ఉత్తర్వులు ప్రకారం ఇద్దరి అర్చకులను సస్పెండ్ చేసి,ఇఒనుమాత్రం బదిలీచేయడం ఎంతవరకు సబబుని వారిప్రశ్నిస్తున్నారు.నిబంధనలు అధికారులకు ఒకలా అర్చకులు,పూజారులకు మరోలా ఉండవని కానీ ప్రభుత్వం ఈ విషయంలో ఉన్నతస్థాయిఅధికారులను ఒకలాఅర్చకులను,పూజారులను మరోలా చూస్తూ పక్షపాత ధోరణి అవలంబిస్తోందని వారు ఆరోపిస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి నిబంధనల పెట్టివేదమంత్రోచ్ఛరణ చేసే తమనోర్లుమూయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉత్తర్వులను వెనక్కి తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేసేందుకు కూడా వెనుకాడమని ఆయా సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు.తరలో భాగంగా ప్రతి గ్రామంలో ఇప్పటికే పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు,కొత్త పనులకు శంకుస్థాపన జరగనుంది.దీంతో మరోసారి పల్లెల్లో అభివృద్ధి పండుగ వాతావరణం నెలకొననుంది.

# సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన దత్తాత్రేయ



హైదరాబాద్,ఆగస్టు23:భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సిద్ధాంతాలు వేరైనా సురవరం తనకు అత్యంత ఆత్మీయ మిత్రుడని, ఆయనను కోల్పోవడం వ్యక్తిగతంగా తీరని లోటని అన్నారు.పుష్పాంజలి ఘటించి నివాళులు దత్తాత్రేయ,సురవరం భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సురవరం రాజకీయ ప్రయాణం గుర్తు చేసుకున్న దత్తాత్రేయ ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ సురవరంతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్న సురవరం,అనంతరం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి తుదిశ్వాస విడిచే వరకు పోరాటం సాగించారని కొనియాడారు. నల్గొండ ఎంపీగా పనిచేసిన రోజుల్లో ప్రజా సమస్యలపై పార్లమెంటులో ఆయన గళం వినిపించిన తీరు ఎప్పటికీ మరువలేనిదని తెలిపారు.సురవరం లోతైన పరిజ్ఞానం, నీతి, నిజాయితీ కలిగిన గొప్ప నాయకుడని దత్తాత్రేయ అభివర్ణించారు.స్నేహపూర్వక అనుబంధం దత్తాత్రేయ మాట్లాడుతూ–ఆయన విమర్శలు ఎల్లప్పుడూ సున్నితంగా,హుందాగా ఉండేవి.ఎన్నో అంశాలపై నాతో చర్చించి,పరిష్కార మార్గాలు కూడా సూచించేవారు" అని అన్నారు.ప్రతి సంవత్సరం తాను ఆహ్వానించే అలైబలై కార్యక్రమానికి సురవరం తప్పకుండా హాజరవుతారని, అలాంటి నిజమైన స్నేహితుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.సురవరం ఆత్మకుశాంతి చేకూరాలని ప్రార్థన దత్తాత్రేయ,సురవరం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈక్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.


# మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామిపై మూడోసారి విచారణ



హైదరాబాద్,ఆగస్టు23:ఏపీ లిక్కర్ కేసులో కీలకపరిణామంచోటుచేసుకుంది. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని సిట్ విచారణ రావాలని ఆదేశించింది. లిక్కరు స్కామ్ కేసులో సిట్ దూకుడు ప్రదర్శిస్తూంది. నిందితులను ఒక్కొక్కరిగా బయటకు లాగుతుంది. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతుంది. గతంలో రాయణ స్వామిని విచారణకు రావాలని సిట్ అధికారులు కోరినట్లు తెలిపారు. లిక్కరు స్కామ్కు సంబంధించి ఆయన కీలక సాక్షిగా ఉండారని గతంలో ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఆయన ఆరోగ్య కారణాలతో విచారణకు గైర్హాజరు కాలేనని చెప్పడంతో వర్చువల్గా సిట్ విచారినట్లు సమాచారం. ఇక శుక్రవారం నారాయణ స్వామిని సిట్ మరో పర్యాయం ఆయన ఇంట్లోనే వర్చువల్గా విచారించింది. దాదాపు ఆయన ఆరుగుంటల పాటు విచారించిన సిట్ నారాయణస్వామిని మరోసారి విజయవాడలో విచారిస్తామని తెలిపి నట్లు సమాచారం, అయితే తాజా విచారణ తరువాత ఆయనను అదుపులోకి తీసుకొనే అవకాశం ఉందని కథనం ప్రచారంలోకి వచ్చింది. ఎందుకనో సిట్ ఆయనను వర్చువల్ గానే విచారించింది.మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామిపై మూడోసారి విచారణ–మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామిపై మూడోసారి విచారణదర్యాప్తు వేగం–రాజ్ కెసిరెడ్డి ఆస్తుల సీజ్‌కు అనుమతి ఈ క్రమంలో ఎక్సైజ్ పాలసీలో మార్పుల వెనుక ఉన్నవారి పాత్రపై సిట్ విచారణ చేయనున్న అధికారులు. లిక్కర్ పాలసీ ఆమోదానికి సంబంధించి ఆరాతీయనున్నట్లు సమాచారం. కాగా, లిక్కర్ కేసులో నారాయణ స్వామి పాత్ర కూడా కీలకమని సిట్ అధికారులు భావిస్తున్నారు. లిక్కర్ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితులు, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులు ఇచ్చింది. మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు,బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సీఐడీకి అనుమతులు జారీ చేసింది.గత ప్రభుత్వహయాంలో అక్రమమద్యం అమ్మకాలతో వచ్చినముడుపుల ద్వారాపలుచోట్ల తనకుటుంబ సభ్యులు,బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్టు సీఐడీ విచారణలో తేలింది.వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సీఐడీ రాష్ట్రప్రభు త్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. కేసిరెడ్డి ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్నారు.

# టిక్ టాక్ సేవలపై క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం


న్యూఢిల్లీ,ఆగస్టు23:భారతదేశంలో టిక్‌టాక్ యాప్ ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే.అనేకులు ఈ యాప్‌కు బానిసగా మారి, ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు జరిగాయి.చాలామంది టిక్ టాక్ రీల్ మోజ్లో పడి ప్రమాదకర స్టంట్లు చేస్తూ ప్రాణాలు పోగొట్టుకున్నారు.2020లో గాల్వన్ లోయల్భారత్, చైనా సైనికుల మధ్య చెలరేగిన ఉద్రికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్పట్లో కీలక నిర్ణయం తీసుకుంది. భద్రతపరమైన కారణాల వల్ల కేంద్ర ప్రభుత్వం టిక్ టాక్ యాప్ ను బ్యాన్ చేసింది. దీంతోపాటు చైనాకు చెందిన అనేక యాప్లపై కేంద్రం నిషేధం విధించింది. ఆ నిషేధం ఇప్పటికీ కొనసాగుతున్నది. బలపడుతున్న సంబంధాలతో టిక్ టాక్పై ప్రచారం అమెరికాటారిఫ్ల తర్వాత భారత్,చైనా మధ్య సంబంధాలుబలపడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే టిక్ టాక్ యాప్ సేవలు మళ్లీ భారత్ లోకి రానున్నాయని ప్రచారం నడుస్తోంది. రెండు దేశాలకు చెందిన నాయకుల మధ్య పలు చర్చలు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది.అంతేకాక సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకునేందుకు ముందుకొచ్చాయి.దీంతో మళ్లీ భారత్ మార్కెట్లో టిక్ టాక్ యాప్ వస్తుందనే ప్రచారం జోరందుకుంది.టిక్ టాక్ సేవలపై క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం టిక్ టాక్ సేవలపై క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం స్పందించిన కేంద్ర ప్రభుత్వందీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. భారత్ లోకి మళ్లీ టిక్ టాక్ వస్తుందన్న ప్రచారాన్ని ఖండించాయి.ఆ వార్తల్లో నిజం లేదని తేల్చి చెప్పాయి.టిక్ టాక్పై దేశంలో ఇంకా నిషేధం కొనసాగుతోందని పేర్కొనాయి.టిక్‌టాక్పై నిషేధం ఎత్తివేయాలని కేంద్రప్రభుత్వంనుంచిఎలాంటి ఉత్తర్వులు రాలేదని తెలిపాయి.ప్రస్తుతం దీనిపై జరుగుతున్న ప్రచారం అంతా ఫేక్ అని స్పష్టం చేశాయి.గల్వాన్ ఘర్షణల తర్వాత భారతీయుల డేటాకు సంబంధించిన తీవ్ర సెక్యూరిటీ ఉల్లంఘనలు జరిగినట్లు అనుమానాలు వ్యక్తం చేసింది కేంద్రం.ఈ క్రమంలోనే 2020లో 59 చైనా యాప్లపై నిషేధం విధించింది మనదేశం. అనంతరం మరో 118 యాప్లను కూడా కేంద్రం బ్యాన్ చేసింది.ఈ యాప్ పై కొరఢా ఝుళిపించిన కేంద్రం టిక్ టాక్లతో పాటు హెలో,పబ్ జీ,యూసీ బ్రౌజర్,షేరిట్, బైడు మ్యాప్, క్లాష్ ఆఫ్ కింగ్స్ వంటి అనేక యాప్లపై భారత్ కొరడా ఝుళిపించింది. ఇటీవల రెండు దేశాల మధ్య మెరుగవుతున్న దౌత్యపరమైన సంబంధాలతో మళ్లీ టిక్ టాక్ యాప్ భారత్లో రానున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతున్న సమయంలో కేంద్రం దీనిపై స్పష్టమైన వివరణ ఇచ్చింది.ప్రస్తుతం టిక్ టాక్ యాప్‌పై నిషేధం కొనసాగుతూనే ఉంది.



# ఇంటర్నల్ స్లైడింగ్ లో 3,590 సీట్ల కేటాయింపు

హైదరాబాద్,ఆగస్టు23: రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు ఇంజినీరింగ్,ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్ తోపాటు అగ్రికల్చర్,ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎంసెట్ 2025 కౌన్సెలింగ్లో భాగంగా ఇంటర్నల్ స్లైడింగ్ వెబ్ ఆప్షన్లు ముగియగా శుక్రవారం సీట్ల కేటాయింపు చేపట్టారు.ఇంటర్నల్‌స్లైడింగ్లో భాగంగా 9419 మంది తమ బ్రాంచ్లను మార్చుకోవడం కోసం 9419 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 3590 మందికి సీట్లను కేటాయించారు. ఇంటర్నల్ స్లైడింగ్లో సీట్లు పొందిన విద్యార్థులు నేడు (శనివారం) కొత్త బ్రాంచ్లో చేరాలని సాంకేతిక విద్యశాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎంసెట్ కౌన్సెలింగ్లో భాగంగా 97,369 మంది సర్టిఫికెట్ వెరిఫై కేషన్ ను నిర్వహించారు. రాష్ట్రంలో 180 కాలేజీల్లో 90,246 కన్వీనర్ కోటా సీట్లు ఉన్నాయి.ఇంటర్నల్ స్లైడింగ్ లో 3,590 సీట్ల కేటాయింపు రాష్ట్ర ఇంజనీరింగ్ కాలేజీల్లో 13,453 సీట్లు ఖాళీవాటిలో ఇంటర్నల్ స్లైడింగ్ పూర్తయ్యే నాటికి 76,793 సీట్లు భర్తీ అయ్యాయి. మరో 13,453 సీట్లు ఖాళీగా ఉన్నట్టు సాంకేతిక విద్యశాఖ కమిషనర్ తెలిపారు. మొత్తం కన్వీనర్ సీట్లలో 85.1 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కోస్గిలోని గవర్నమెంట్ కాలేజీలో 198 సీట్లకి 49 సీట్లు భర్తీ కాగా మరో 149 సీట్లు ఖాళీగా ఉన్నాయి.యూనివర్సిటీ కాలేజీలు 21 ఉండగా వాటిలో 6440 సీట్లకిగాను 4482 సీట్లు భర్తీకాగా.మరో 1958 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లో 1386 సీట్లు ఉంటే.వాటిలో 1340 సీట్లు భర్తీ అయ్యాయి.రాష్ట్ర వ్యాప్తంగా 156 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 82,222 సీట్లు ఉండగా.వాటిలో 70,922 సీట్లు భర్తీ అయ్యాయి.మొత్తంగా కన్వీనర్ కోటాలో 90,246 సీట్లు అందుబాటులో ఉంటే 76,793 సీట్లు భర్తీకాగా.మరో 13,453 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

# ఖైరతాబాద్ గణేష్ విగ్రహం నిమజ్జనం ప్రత్యేకత



హైదరాబాద్,ఆగస్టు23: 2025లో వినాయక చవితి ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 6వరకు జరుగుతుంది.పది రోజుల పాటు భక్తులు గణేష్ విగ్రహాలను ఇంట్లో,వీధుల్లో ప్రతిష్ఠించి పూజలు చేస్తారు.ముఖ్యంగా హైదరాబాద్‌లో ఖైరతాబాద్ గణేష్ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అనంత చతుర్దశి విశిష్టత భాద్రపద శుక్ల పక్ష చతుర్దశిని అనంత చతుర్దశి అంటారు.ఈరోజున శ్రీమహావిష్ణువును అనంత పద్మనాభ స్వామి రూపంలో పూజిస్తారు.ఈ వ్రతం ఆచరించడం వల్లకష్టాలుతొలగి,ఆయురారోగ్యాలు,సుఖసంపదలు కలుగుతాయని నమ్మకం. మహాభారతంలో శ్రీకృష్ణుడు కూడా ఈ వ్రతం ప్రాముఖ్యతను వివరించాడు.హైదరాబాద్ గణేష్ నిమజ్జనం అనంత చతుర్దశి రోజున గణేష్ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నదులు, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఖైరతాబాద్ గణేష్ విగ్రహం కూడా ఇదే రోజు నిమజ్జనం అవుతుంది. దీంతో ఆఏడాది గణేష్ ఉత్సవాలుముగుస్తాయి.గమనిక: ఈ సమాచారం శాస్త్రాలు నిపుణులఅభిప్రాయాల ఆధారంగా మాత్రమే అందించబడింది.

# ఆ ముగ్గురును సస్పెండ్ చేయండి - వైసీపీ డిమాండ్

విజయవాడ,ఆగస్టు23:ఆంధ్రప్రదేశ్‌రాజకీయాల్లో కొత్త వివాదం తెరపైకి వచ్చింది.ప్రతిపక్ష పార్టీ వైసీపీ,అధికారపార్టీ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది.ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి(శ్రీశైలం),నజీర్‌అహ్మద్(గుంటూరుఈస్ట్), మరియు కూనరవికుమార్(ఆమదాలవలస).వీరు వివిధనేరాలకు పాల్పడ్డారని వైసిపిఆరోపించింది. వైసిపి ఆరోపణలు వైసిపి ఆరోపణల ప్రకారం. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డిఅటవీ అధికారులపై దాడికి పాల్పడ్డారని,దీనిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసింది.గుంటూరుఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్‌తన సొంతపార్టీ కార్యకర్తను వేధించారని,అలాగే ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక మహిళాప్రిన్సిపల్‌ను వేధించారని వైసిపి తీవ్రఆరోపణలుచేసింది.ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మౌనంపై ప్రశ్న ఈఘటనలపై ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారని వైసిపి ప్రశ్నించింది. ప్రజాప్రతినిధులు ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదని,వారిపై కఠినచర్యలు తీసుకోవాలని వైసిపి డిమాండ్ చేసింది.ఈ ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.





## ధర్మస్థల విజిల్‌బ్లోవర్ అరెస్ట్ దోషులు తప్పించుకోలేరు

**బెంగళూరు, ఆగస్టు23:** ధర్మస్థలలో గత ఇరవై ఏళ్లుగా జరిగిన హత్యలు, అత్యాచారాలు, మృతదేహాల పాతిపెట్టడం వంటి ఆరోపణలు చేసిన విజిల్‌బ్లోవర్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్ట్ చేసింది. ఈ కేసుపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందిస్తూ, ప్రభుత్వం ఎవరిపక్షంలోనూ లేనని, న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు. డీకే శివకుమార్ మాట్లాడుతూ, మేము ఎవరి పక్షంలోనూ లేం. మాకు ఒక్కటే ముఖ్యం–న్యాయం. ధర్మంపై రాజకీయాలు చేయకండి. విచారణ కొనసాగుతోంది. ఎవరుదోషులైనా కఠిన చర్యలు తప్పవు” అని అన్నారు. అదే సమయంలో, ధర్మస్థల దేవస్థానం కుటుంబం కూడా ఏర్పాటు చేసినందుకు మద్దతు తెలిపిందని ఆయన పేర్కొన్నారు. గృహశాఖ మంత్రి స్పందన కర్ణాటక గృహశాఖ మంత్రి జి. పరమేశ్వర విజిల్‌బ్లోవర్ అరెస్టును ధృవీకరించారు. అయితే, దర్యాప్తు పూర్తయ్యే వరకు ఎటువంటి నిర్ణయానికి రావడం సరికాదు. నిజాలు వెలుగులోకి వస్తాయి” అని తెలిపారు. విజిల్‌బ్లోవర్ కోర్టు ముందు హాజరు పరచబడ్డాడు. విచారణలో, అతను తప్పుడు సమాచారం ఇచ్చినట్టు ఒప్పుకున్న తర్వాత కస్టడీకి తీసుకుంది. ధర్మస్థలలో 18 ప్రదేశాలు తవ్వగా, రెండు చోట్ల అవశేషాలు లభించాయి. ఇవి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు.

## త్వరలో చంద్రయాన్ 4 వెల్లడించిన శుక్లా



**న్యూఢిల్లీ, ఆగస్టు23:** జాతీయ అంతరిక్ష దినోత్సవం 2025 సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఇస్రో చీఫ్‌వి. నారాయణన్ మరియు వ్యోమగామి శుభాంశుశుక్లా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తదుపరి అంతరిక్ష మిషన్లపై వివరాలు వెల్లడించిన నారాయణన్, చంద్రయాన్ 4లోభాగంగా వీనస్ ఆర్బిటర్ మిషన్ చేపడతామని చెప్పారు. ఇదే సమయంలో, శుభాంశు శుక్లా ప్రస్తుత కాలాన్ని భారత అంతరిక్ష పరిశోధనకు స్వర్ణ యుగరగా అభివర్ణించారు. వి. నారాయణన్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోదీ మార్గదర్శకత్వంలో చంద్రయాన్4 మిషన్‌కి సన్నాహాలు జరుగుతున్నాయి. 2028 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం మొదటి మాడ్యూల్ ప్రారంభం కానుంది. 2035 నాటికి పూర్తి స్థాయిలో అంతరిక్ష కేంద్రం సిద్ధమవుతుంది. అదేవిధంగా నెక్స్ట్ జనరేషన్ లాంచర్ కు ఆమోదం లభించిందని తెలిపారు. 2040 నాటికి భారత్ చంద్రునిపై అడుగుపెట్టడం లక్ష్యమని” స్పష్టం చేశారు. త్వరలో చంద్రయాన్4 వెల్లడించిన శుక్లా త్వరలో చంద్రయాన్ 4 వెల్లడించిన శుక్లా ఇది స్వర్ణయుగం:అన్న శుక్లావ్యోమగామి శుభాంశు శుక్లా మాట్లాడుతూ, భారత్ తన గగన్‌యాత్రులను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపగలిగిందని గుర్తు చేశారు. ఇది ప్రధానమంత్రి మోదీ ఆలోచనల ఫలితమని ఆయన తెలిపారు. గగన్‌యాన్ మిషన్‌లో పాల్గొన్న తన ముగ్గురు సహచరులను కూడా గుర్తు చేస్తూ, నలుగురు వ్యోమగాములు సమానంగా కృషి చేశారు” అని అన్నారు. మరింతగా, శుక్లా మాట్లాడుతూ, భారత అంతరిక్ష మిషన్ల పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహం నెలకొంది అని తెలిపారు. జపాన్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీలు కూడా భారత్‌తో భాగస్వామ్యం చేయాలనే ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. గగన్‌యాన్, భారత అంతరిక్ష కేంద్రం, చంద్రయాన్4, అలాగే భవిష్యత్తులో చంద్రునిపై అడుగుపెట్టే లక్ష్యం కోసం యువత భాగస్వామ్యం అత్యంత అవసరమని ఆయన పిలుపునిచ్చారు.


## ఇకపై ఎవరికీ పెరోల్ లేఖలు ఇవ్వను కోటంరెడ్డి

నెల్లూరు (రూరల్) ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ అంశంపై తనపై జరుగుతున్న దుష్ప్రచారంపై మండిపడ్డారు. శ్రీకాంత్ తండ్రి విజ్ఞప్తి మేరకు తనం లేఖ ఇచ్చినప్పటికీ, ఆ లేఖను అధికారులు జూలై 16న తిరస్కరించారని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జూలై 30న పెరోల్ మంజూరు చేయడం తనకు సంబంధం లేదని తెలిపారు. ఈ విషయంపై మాట్లాడిన కోటంరెడ్డి, గతంలో కూడా శ్రీకాంత్ పెరోల్ కోసం చెవిరెడ్డి, కిలివేటి వంటి నాయకులు సిఫార్సులు చేశారని గుర్తు చేశారు. పెరోల్ అనుమతిపై తాను ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదని, అధికార యంత్రాంగమే నిర్ణయం తీసుకుందని వివరించారు. అయినప్పటికీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిని రాజకీయంగా ఉపయోగించుకోవడానికి తప్పుడు ప్రచారం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారం వెనుక ఉన్నవారిని ప్రభుత్వం పరిశీలించాలనీ, నిజాలను ప్రజలకు తెలియజేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.

# బోల్డ్ సినిమా లో నటించేందుకు ఆసక్తి చూపుతున్న తమన్నా



**టాలీవుడ్, ఆగస్టు23:** దశాబ్దాలుగా సౌత్‌లో గ్లామర్, నటనతో తన ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్న తమన్నా భాటియా ఇప్పుడు బాలీవుడ్‌లో ఓ కొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే హారర్, బోల్డ్ కంటెంట్‌తో సెన్సేషన్‌గా నిలిచిన రాగిణి ఫ్రాంచైజీ మూడో భాగంలో తమన్నా కథానాయికగా కనిపించబోతున్నారని సినీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ఏక్తా కపూర్ ప్రత్యేకంగా చర్చలు విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఈ ప్రాజెక్ట్ కోసం నిర్మాత ఏక్తా కపూర్ స్వయంగా తమన్నాతో భేటీ అయ్యారని తెలుస్తోంది. కథలోని సవాళ్లు, పాత్రలోని బోల్డ్ షేడ్స్ గురించి మాట్లాడిన తర్వాత, తమన్నా కూడా ఆసక్తి చూపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కంఫర్ట్ జోన్‌కు దూరంగా వెళ్లాల్సి వస్తుందని తెలిసినా, కొత్తదనం కోసం ఈ పాత్రను అంగీకరించేందుకు సిద్ధమైందని ఇండస్ట్రీ టాక్. కెరీర్ గ్రాఫ్ మార్చే ప్రయత్నం గత కొంతకాలంగా తమన్నా తన కెరీర్‌కి నూతన మలుపు తిప్పేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు. జైలర్‌లో ప్రత్యేక గీతం ద్వారా ఫుల్ మాస్ ఎంటర్టైన్మెంట్ అందించిన ఆమె, తర్వాత ‘లస్ట్ స్టోరీస్ 2లో బోల్డ్ పాత్రతో అందరినీ షాక్‌కు గురి చేశారు. ఇదే స్పీడ్‌లో వేరువేరు జానర్స్‌లో అవకాశాలను వెతుకుతూ ముందుకు సాగుతున్నారు. సన్నీ లియోన్ స్థాయి అంచనాలు రాగిణి 2లో సన్నీ లియోన్ నటన, బేబీ డాల్ పాట కలిపి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. అదే ఫ్రాంచైజీలో తమన్నా అడుగుపెట్టనుండటంతో పోలికలు తప్పవని స్పష్టంగా కనిపిస్తోంది. అభిమానులు మాత్రం తమన్నా సన్నీ లియోన్ స్థాయిని అందుకుంటుందా? లేక తనదైన శైలిలో దానిని మించిపోతుందా?’అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది నిజమైతే, తమన్నా కెరీర్‌లో ఇది ఒక సంచలన చిత్రంగా నిలిచిపోవడం మాత్రం ఖాయం.



## ఖమ్మం మార్కెట్లో దొంగ చెస్ బిల్లుల

**హైదరాబాద్, ఆగస్టు22:** ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో నకిలీ చెస్ బిల్లులు బయటపడటంతో రైతులు, వ్యాపారులు కలవరపడ్డారు. పత్తి వ్యాపారం చేస్తున్న ఓ ట్రేడర్, మరో వ్యాపారి చెస్ పుస్తకాలను దొంగిలించి వాటిని నకిలీగా ముద్రించినట్టు సమాచారం. ఈ నకిలీ బిల్లుల ఆధారంగా పెద్ద ఎత్తున లావాదేవీలు జరగడం మార్కెట్‌లో సంచలనం సృష్టించింది. గుంటూరులో పెద్ద ఎత్తున విక్రయాలునకిలీ బిల్లులను ఉపయోగించి, గుంటూరులోని ఒక ప్రముఖ సంస్థకు భారీ మొత్తంలో పత్తిని విక్రయించినట్టు తెలుస్తోంది. అయితే బిల్లులలోని వివరాలు సరిపోకపోవడంతో అధికారులు పరిశీలించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో రైతులు, నిజాయితీగా వ్యవహరించే వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విచారణలో అధికారులు ఈఘటన పైమార్కెట్ అధికారులుదర్యాప్తు ప్రారంభించారు. నకిలీ బిల్లులు ఎలా ముద్రించబడ్డాయి? వాటి వెనుక ఉన్న ముఠా ఎవరు? అన్న దానిపై పూర్తి స్థాయిలో విచారణ కొనసాగుతోంది. నిజాయితీతో వ్యాపారం చేస్తున్న రైతులకు ఇలాంటి మోసాలు నష్టం కలిగిస్తున్నాయని, తప్పిదస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు భరోసా ఇచ్చారు.

## ఎంపీ ప్రియతో తన ప్రేమకథపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన రింకూ సింగ్



**న్యూఢిల్లీ, ఆగస్టు23:** టీమిండియా యువ క్రికెటర్, ఐపీఎల్ స్టార్ రింకూ సింగ్ తన వ్యక్తిగత జీవితం గురించి ఎట్టకేలకు స్పందించాడు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియ సరోజ్‌తో తన ప్రేమ ప్రయాణం, నిశ్చితార్థానికి సంబంధించిన విషయాలను తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నాడు. అకస్మాత్తుగా బయటపడిన వీరి నిశ్చితార్థం వార్త అభిమానులను ఆశ్చర్యపరచగా, రింకూ చెప్పిన వివరాలతో పూర్తి స్పష్టత లభించింది. ముంబైలో మొదలైన ప్రేమకథ తమ ప్రేమకథ 2022 ఐపీఎల్ సమయంలో ముంబైలో ప్రారంభమైందని రింకూ గుర్తుచేసుకున్నాడు. ఒక ఫ్యాన్ పేజీలో ప్రియ ఫోటోను చూశాను. ఆమె సోదరి ఫోటోలు, వీడియోలు తీస్తుంటుంది. గ్రామంలో ఓటింగ్ కోసం సహాయం కోరుతూ ఆమె ఆ ఫోటో పెట్టారు. ఆ ఫోటో చూసిన వెంటనే నాకు బాగా నచ్చింది. తనే సరైన జోడీ అనిపించింది. కానీ వెంటనే మెసేజ్ చేయకూడదనిపించి ఆగిపోయాను” అని అన్నాడు. సోషల్ మీడియాలో మొదలైన సంభాషణ తరువాత ఇన్‌స్టాగ్రామ్ లో ప్రియ తన ఫోటోలకు లైక్ చేయడంతో ధైర్యం వచ్చిందని రింకూ చెప్పాడు. ఆమె లైక్ చేసిన వెంటనే నేను మెసేజ్ పంపాను. అలా మాది సంభాషణ మొదలైంది. రెండు వారాల్లోనే మేం ప్రతిరోజూ మాట్లాడుకోవడం మొదలుపెట్టాం. మ్యాచ్‌లకు ముందూ కూడా మాట్లాడుకునేవాళ్లం. అలా మెల్లగా మా మధ్య ప్రేమ పెరిగింది” అని వివరించాడు. నిశ్చితార్థం–కొత్త ప్రయాణానికి ఆరంభం ఈ జంటకు జూన్ 8న నిశ్చితార్థం జరిగింది. అభిమానులకు ఇది నిజంగా ఒక సర్ప్రైజ్ గానే మారింది. రింకూ మాటల్లో–ప్రియ ఎంపీ అయినా మా బంధంలో మార్పేమీ లేదు. అయితే, మాట్లాడుకునే సమయం మాత్రం తగ్గిపోయింది. ఆమె పనుల వత్తిడిలో ఎక్కువగా బిజీగా ఉంటుంది” అని అన్నాడు. బిజీ షెడ్యూల్ మధ్యన కూడా ప్రేమ కొనసాగింపు ప్రస్తుతం ప్రియ తన ఎంపీ బాధ్యతల్లో బిజీగా ఉన్నప్పటికీ, రాత్రివేళల్లో కొద్దిసేపైనా మాట్లాడుకుంటామని రింకూ చెప్పారు. గ్రామాలకి వెళ్లడం, ప్రజలతో మాట్లాడడం, వారికి సహాయం చేయడం, పార్లమెంట్ సమావేశాలు. ఇలా ఉదయం బయలుదేరితే రాత్రి ఆలస్యంగా వస్తుంది. దాంతో మేం ఎక్కువగా మాట్లాడు కోలేకపోతున్నాం. అయినప్పటికీ మా బంధం బలంగా ఉంది” అని రింకూ వెల్లడించాడు. ప్రజల కోసం కష్టపడుతున్న ప్రియతన జీవిత భాగస్వామి కేవలం రాజకీయాల్లోనే కాకుండా ప్రజల కోసం కష్టపడుతోందని రింకూ గర్వంగాచెబుతున్నాడు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఫాలో చేస్తేనే ప్రజల కోసం ఎంత కష్టపడుతుందో తెలుస్తుంది” అని వ్యాఖ్యానించాడు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి: పొన్నం



**టాలీవుడ్, ఆగస్టు22:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి విజయంసాధించే అవకాశం కల్పిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రిపొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజాభవన్‌లో జరిగిన కీలక సమావేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయనపిలుపునిచ్చారు. ప్రజలకు చేరవేయాల్సిన సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన అవసరం ఉందని మంత్రిసూచించారు. కొత్తరేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, 200యూనిట్ల ఉచితవిద్యుత్, వడ్డీ లేనిరుణాలు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను ప్రచారం చేయాలని ఆదేశించారు. 6 వేల కొత్త రేషన్ కార్డుల పంపిణీ జూబ్లీహిల్స్‌లో ఇప్పటికే 6 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని మంత్రి గుర్తు చేశారు. ప్రతిబూత్‌కి ఒక ఇంఛార్జ్‌ను నియమించి, స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించేలా ముందడుగు వేయాలని సూచించారు. మౌలిక వసతుల పైదృష్టి నియోజకవర్గంలో పారిశుద్ధం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కడా ఉండకూడదని మంత్రిస్పష్టం చేశారు. ఈ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. డివిజన్లలో కార్యాలయాల ప్రారంభం నియోజకవర్గంలోని 7 డివిజన్లలో పార్టీఉపాధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లు మరింత ప్రభావవంతంగా పనిచేయాలని మంత్రికోరారు. ప్రతి డివిజన్‌లో ప్రత్యేక కార్యాలయాలను ప్రారంభించి ప్రజలసమస్యలకువెంటనే పరిష్కారం చూపేలా చూడాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పథకాల పూర్తిఇందిరమ్మ ఇళ్లు సహా ఇతర పెండింగ్‌లో ఉన్నప్రభుత్వపథకాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన హితవు పలికారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తోందని తెలిపారు.

## వైసీపీ మద్దతు కోసం కాంగ్రెస్ రాయబారం



**విజయవాడ, ఆగస్టు23:** ఉపరాష్ట్రపతి ఎన్నిక వేళ ఏపీ కేంద్రంగా కీలక రాజకీయ సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. ఎన్డీఏ ఇండీ కూటముల నుంచి అభ్యర్థులు బరిలో ఉన్నారు. సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. ఉప రాష్ట్రపతికి ఓటింగ్ చేసే ఎలక్టోరల్ కాలేజ్ లో ఎన్డీఏకు పూర్తి మెజార్టీ ఉంది. అటు ఇండీ కూటమి తెలుగు వ్యక్తిని బరిలోకి దింపటంతో. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన పార్టీలకు చెక్ పెట్టే ప్రయత్నం చేసింది. కాగా, తాజాగా వైసీపీని ఎన్డీఏ మద్దతు కోరగా. సానుకూలంగా స్పందించిన వేళ. ఇప్పుడు కాంగ్రెస్ నేతలు తమ వంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక వేళ ఉప రాష్ట్రపతి ఎన్నికలను ఎన్డీఏ–ఇండియా కూటమి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఎన్డీఏకు పూర్తి మెజార్టీ ఉంది. వైసీపీ మద్దతు కోసం కాంగ్రెస్ రాయబారంవైసీపీ మద్దతు కోసం కాంగ్రెస్ రాయబారం ఏపీలో వైసీపీ మద్దతు కోరిన రాజ్ నాథ్ సింగ్అయినా, తటస్థ పార్టీలు ఇండియా కూటమికి మద్దతు ఇవ్వకుండా ముందు గానే వ్యూహాత్మకంగా పావులు కదిపింది. అందులో భాగంగా ఏపీలో వైసీపీ మద్దతు కోరింది. బీజేపీ అగ్రనేత రాజ్ నాథ్ సింగ్ నేరుగా మాజీ సీఎం జగన్ కు ఫోన్ చేసి ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు కోరారు. ఆ తరువాత పార్టీ నేతలతో చర్చించిన జగన్.. ఎన్డీఏకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. ఎన్డీఏ కే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వనున్నట్లు వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత సుబ్బారెడ్డి, మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ ఇప్పటికే ప్రకటించారు. కాంగ్రెస్ ప్రతిపాదన ఇటు తెలుగు రాష్ట్రాలకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండి కూటమి తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించింది. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పార్టీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ కోరారు. ఇటు జగన్ ఎన్డీఏకు మద్దతు ఇవ్వటం పైన ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేసారు. అటు ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు తాము ఎన్డీఏలో ఉంటూ ప్రత్యర్థి కూటమికి ఎలా మద్దతు ఇస్తామని ప్రశ్నించారు. ఎన్డీఏ అభ్యర్థి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసారు. ఈ సమయంలోనే అనూహ్యంగా కాంగ్రెస్ సీనియర్ నేత జై రాం రమేశ్ వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డితో కీలక చర్చలు జరిపారు. ఈ ఎన్నికల్లో తమ కూటమికి మద్దతు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్డీఏకు మద్దతు ప్రకటించామని చెప్పిన జగన్ తేల్చేసిన జగన్ కాగా, తుది నిర్ణయం జగన్ తీసుకోవాల్సి ఉంటుందని సుబ్బారెడ్డి చెప్పుకొచ్చారు. ఏపీలో జగన్ ను ఓడించిన ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వటం పైన పునరాలోచన చేయాలని.. తమ కూటమికి మద్దతుగా నిలవాలని మరో కాంగ్రెస్ ముఖ్య నేత ద్వారా జగన్ వద్దకు రాయబారం చేసినట్లు పార్టీ ముఖ్య నేతల సమాచారం. అయితే, పార్టీ నేతలు జగన్ వద్ద తాజా ప్రతిపాదనలను ప్రస్తావించారు. దీని పైన జగన్ ఇప్పటికే ఎన్డీఏకు మద్దతు ప్రకటించామని.. ఇందులో పునరాలోచన లేదని పార్టీ నేతలు తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది.

## ఉత్తరాఖండ్ లో మరోసారి క్లౌడ్ బరస్ట్ అనేకుల ఆచూకీ గల్లంతు



ఉత్తరాఖండ్ను మరోసారి భారీ వరదలు చుట్టుముట్టాయి. చమోలీ జిల్లాలో థరలీలో భారీ వర్షం కారణంగా వరదలు సంభవించాయి. అనేక నివాసాలను వరద నీరు ముంచెత్తింది. వాహనాలు బురదలో కూరుకుపోయాయి. దీంతో విద్యాసంస్థలను మూసివేశారు అధికారులు. అంతేకాక వరదల కారణంగా పలువురు గల్లంతైనట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన ఎన్టీఆర్ఎఫ్, ఎన్టీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రభావిత పాంతాలకు చేరుకొని సహాయక చర్యలు చేస్తున్నారు. వరదల్లో చిక్కుకుపోయిన స్థానికులను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. సగ్వారా గ్రామంలో శిథిలాల కింద ఓ యువతి చిక్కుకుపోయింది. ఉత్తరాఖండ్ లో మరోసారి క్లౌడ్ బరస్ట్ అనేకుల ఆచూకీ గల్లంతు ఉత్తరాఖండ్ లో మరోసారి క్లౌడ్ బరస్ట్ అనేకుల ఆచూకీ గల్లంతు విపత్తుతో అనేకమంది మృతి ఉత్తరాఖండ్ లో కురుస్తున్న భారీ వర్షాలకు చాలామంది మరణించారు. ఈ ఏడాదిలో ఇప్పటికే వర్షాల కారణంగా సంభవించిన విపత్తు వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోయారు. వేలాదిమంది ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక అనుసంధాన రహదారులు మూసుకోవడంతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. కాగా మరోరెండు రోజులు వర్షాలు తప్పవని ఇక్కడి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నేడు, రేపు కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు అధికారులు. దీంతో సరిహద్దు జిల్లాల్లో ప్రధాన కార్యాలయాలతోపాటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. థరాలిలో క్లౌడ్ బరస్ట్ కాగా చమోలీ జిల్లాలోని థరాలి ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ సంభవించిందనే విషాదకరమైన వార్త అందింది. జిల్లా యంత్రాంగం, ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు ఘటనాస్థలలానికి చేరుకుని సహాయ చర్యలు అందిస్తున్నారు అని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ఎక్స్ వేదికగా తెలిపారు. స్థానిక పరిపాలనతో నిరంతరం సంప్రదిస్తూ పరిసిథతిని వ్యక్తిగతంలో పర్యవేక్షిస్తున్నాను అని ఆయన అన్నారు.

## ఇండియా, చైనా బంధం అమెరికా ఆధిపత్యాన్ని తగ్గించేనా?




**న్యూఢిల్లీ, ఆగస్టు22:** మౌనం వహించడం, రాజీపడడం అనేవి బెదిరించేవారికి మరింత ధైర్యాన్నిస్తాయి. బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను కాపాడుకోవడానికి భారతదేశంతో చైనా దృఢంగా నిలబడుతుంది” అంటూ ఇటీవల భారత్‌లోని చైనా రాయబారి జు ఫీహాంగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత్‌పై అమెరికావిధించిన అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో జు ఫీహాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఒక విదేశీ దౌత్యవేత్త నుంచి మరో దేశంపై ఇలాంటి వ్యాఖ్య చేయడం అసాధారణమని విదేశీ వ్యవహారాల నిపుణులు పేర్కొంటున్నారు. చైనాలో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సమావేశం మరికొన్నిరోజుల్లో జరగనున్న సమయంలో చైనా రాయబారి నుంచి ఈ ప్రకటన వచ్చింది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు. అమెరికాకు వ్యతిరేకంగా చైనా అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా గళం విప్పుతున్న దేశాల్లో చైనా ముందంజలో ఉంది. ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తత బాగా పెరిగింది. చైనా వస్తువులపై అమెరికా 145 శాతం పన్ను విధించింది. అమెరికా ఉత్పత్తులపై చైనా 125 శాతం పన్ను విధించింది. ఆ తర్వాత 2025 మేలో జెనీవాలో జరిగిన సమావేశంలో రెండు దేశాలు వాణిజ్య ఒప్పందంలో భాగంగా సుంకాలను తగ్గించాయి. అయినప్పటికీ రెండు దేశాల మధ్య సుంకాల సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు. చైనా మరోసారి ఆగస్టు 21న అమెరికాకు వ్యతిరేకంగా తన స్వరాన్ని పెంచింది. కానీ ఈసారి అది విదేశీ గడ్డపై.. భారత్‌లో. అమెరికాను బెదిరింపులకు పాల్పడే దేశంగా పేర్కొన్న జు ఫీహాంగ్.. ఆ దేశం స్వేచ్ఛా వాణిజ్యం నుంచి అనేక ఏళ్లుగా ప్రయోజనాలు పొందిందని.. ఇప్పుడు ఇతర దేశాల నుంచి అధిక ధరలను డిమాండ్ చేయడానికి సుంకాలను బేరసారాల సాధనంగా ఉపయోగిస్తోందని ఆరోపించారు. ”భారత్‌పై అమెరికా 50 శాతం వరకు సుంకాలను విధించింది. ఇంకా ఎక్కువ సుంకాలను విధిస్తామని బెదిరించింది. చైనా దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. నిశ్శబ్దం బెదిరింపుదారులను ప్రోత్సహిస్తుంది” అని ఆయన అన్నారు. ఆసియాలో ఆర్థిక వృద్ధికి రెండు దేశాలను(భారత్, చైనా)‘డబుల్ ఇంజిన్’గా అభివర్ణించిన ఆయన.. భారత్, చైనా ఐక్యత మొత్తం ప్రపంచానికి ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. ఇండియా, చైనా బంధం అమెరికా ఆధిపత్యాన్ని తగ్గించేనా ఇండియా, చైనా బంధం అమెరికా ఆధిపత్యాన్ని తగ్గించేనా? చైనా వ్యతిరేక వాతావరణం తగ్గుతుందా? యుక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను భారత్ పెంచింది. ఇది అమెరికాతో సంబంధాలపై ప్రభావం చూపింది. వాణిజ్య ఒప్పందంపై చర్చలను ప్రభావితం చేసింది. ప్రపంచ ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి రష్యా చమురును కొనుగోలు చేయాలని బైడెన్ పరిపాలనా యంత్రాంగం కోరిందని భారత్ వాదించింది. మరోవైపు అమెరికా..

## మహారాష్ట్రలో రూ.1.9 లక్షలు కోల్పోయిన ప్రభుత్వ ఉద్యోగి

మహారాష్ట్రలోని హింగోలీ జిల్లాకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఆగస్టు 30,2025న వాట్సాప్‌లో గుర్తుతెలియని నంబర్ నుంచి ఆగస్టు 30న మా వివాహం, తప్పకుండా రండి. ఆనందం అనే గేట్లు తెరిచే తాళం ప్రేమే” అనే సందేశంతో ఒక ఫైల్ వచ్చింది. ఈ ఫైల్ పెళ్లి పత్రిక అని భావించి బాధితుడు క్లిక్ చేశాడు. అయితే, అది పీడీఎఫ్‌గా కనిపించినా, వాస్తవానికి ఒక ఏపీకే (ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ) ఫైల్, ఇది ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయిన వెంటనే సైబర్ నేరగాళ్లు బాధితుడి ఫోన్‌ను హ్యాక్ చేశారు. ఫోన్‌లోని బ్యాంకు యాప్‌లు, ఓటీపీలు, కాంటాక్ట్‌లు, గ్యాలరీ వంటి సమాచారాన్ని సేకరించి, క్షణాల్లో రూ.1.9 లక్షలను బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి దొంగిలించారు. ఈ ఘటన ఆగస్టు 23, 2025న జరిగిందని, హింగోలీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదై, సైబర్ క్రైమ్ విభాగం దర్యాప్తు చేస్తోందని నివేదికలు తెలిపాయి. స్కామ్‌లో పెరుగుతున్న ప్రమాదం గత ఏడాది నుంచి ఇటువంటి వెడ్డింగ్ ఇన్విటేషన్ స్కామ్‌లు దేశవ్యాప్తంగా పెరిగాయి. రాజస్థాన్‌లో ఒక బాధితుడు రూ.4.5 లక్షలు కోల్పోగా, లక్నోలో మరో వ్యక్తి రూ.40,000 పోగొట్టుకున్నాడు. సైబర్ నేరగాళ్లు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ‘ఆమంత్రణ. ప్ది” వంటి ఫైల్‌లను పంపుతున్నారు. ఈ ఫైల్‌లు మాల్వేర్‌తో నిండి ఉంటాయి, ఇవి ఫోన్‌లోని కెమెరా, మైక్రోఫోన్, జీపీఎస్, మెసేజింగ్ సిస్టమ్‌లను హ్యాకర్ల నియంత్రణలోకి తీసుకుంటాయి. ఇవి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు దొంగిలించడమే కాక, వ్యక్తిగత సమాచారంతో బ్లాక్‌మెయిల్‌కు దారితీస్తాయి. 2024 మొదటి నాలుగు నెలల్లో రూ.1,750 కోట్లు సైబర్ స్కామ్‌ల ద్వారా పోగా, యూపీఐ ఫ్రాడ్‌ల ద్వారా రూ.485 కోట్లు నష్టపోయాయని నివేదికలు తెలిపాయి. రక్షణ చర్యలు మరియు హెచ్చరికలు సైబర్ నిపుణులు మరియు పోలీసు శాఖలు ప్రజలకు ఈ క్రింది హెచ్చరికలు, సూచనలు జారీ చేశాయి:పంపినవారిని ధృవీకరించండి: గుర్తుతెలియని నంబర్ నుంచి వచ్చిన ఇన్విటేషన్‌ను తెరిచే ముందు పంపినవారిని కాల్ లేదా మెసేజ్ ద్వారా ధృవీకరించండి. ఏపీకే ఫైల్‌లను నివారించండి: ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు, ఎందుకంటే అవి సాధారణంగా యాప్ ఇన్‌స్టాలేషన్ కోసం ఉపయోగించబడతాయి.